గౌరవనీయ న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి

సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు.73/2015

ఉత్తర్వు:-

ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, మచిలీపట్నము ఓ.ఎస్.నెం.345/1997 లోని ఇ.ఎ.నెం.464/2014లోని , ఇ.పి.నెం.343/2008 లో తేది.24-11-2014నాడు జారీ చేసిన ఉతర్వుల వలన వ్యధ చెందిన పిటిషనర్ సివిల్ ప్రొసిజర్ కోడ్ లోని సెక్షన్ 115 క్రింద ఈ సివిల్ రివిజన్ పిటిషన్ ను దాఖలు చేసెను.

ఓ.ఎస్.నెం.345/1997 అయిన విభజన సూట్లో, ఒకటి నుండి మూడవ ప్రతివాదులు, వాదులుగా ఉన్నారు.సూట్ లోని అంశమైన ఆస్తి విడదీయరానిదనియూ, అట్టిది వేలం వేయబడినప్పుడు ఆ ఆస్తిని 1 నుండి 3 వ ప్రతివాదులు ఖరీదు చేసిరని చెప్పబడెను.సూట్ లో మూడవ పార్టీ అయిన పిటిషనర్ ప్రొసీడింగ్స్ అమలు చేయునపుడు, చనిపోయిన ప్రతివాది. నెం.4 ద్వారా తాను ఆ ఆస్తిని ఖరీదు చేసినట్లుగా తన క్లెయిమ్ పిటిషన్ లో పేర్కొనెను మరియు ఆస్తిలోని మిగతా వాటాదార్లు వారి వాటాలను చనిపోయిన నాల్గవ ప్రతివాదికి విడిచి పెట్టిరని పేర్కొనెను. అట్టి దస్తావేజును రిజిష్టర్ చేయనందున స్టాంప్ యాక్టులోని సెక్షన్ 32 క్రింద హక్కును త్యజించినట్టి తేది.05-06-1985 నాటి అసలు దస్తావేజును స్వాధీనము చేయాలని దరఖాస్తును పిటిషనరు దాఖలు చేసెను. హక్కు విడుదల దస్తావేజు తప్పని సరిగా రిజిష్టర్ చేయబడెవలెనని, కాని అట్టి దస్తావేజు రిజిష్టర్ చేయబడనందున, అట్టి కారణములతో, పిటిషనర్ తను కోరిన ఉపశమనమునకు అర్హుడు కాదని అతని దరఖాస్తును కొట్టివేసిరి.

ఈ రివిజన్ పిటిషన్ లో పిటిషనర్ తరపున న్యాయవాది ఈ విధముగా వాదించెను. ఆస్తిలోని మిగతా వాటా దార్లు ఆస్తిలో వారి హక్కును చనిపోయిన నాల్గవ ప్రతివాదికి విడిచిపెట్టినట్లుగా,దస్తావేజు ఉన్నందున, పిటిషనర్ యొక్క ఆస్తి స్వాధీనమును స్థిరపరచుకొనుటకు అట్టి దస్తావేజును అనుబంధముగా అంగీకరించవలెనని వేడుకొనెను.

చనిపోయిన నాల్గవ ప్రతివాది, తక్కిన వాటాదార్లు ఆమె పేరిట వ్రాయించిన హక్కు విడుదల దస్తావేజును ఆధారము చేసుకొని, రిజిష్టర్ చేసిన క్రయ దస్తావేజు ఆధారముగా పిటిషనర్ యాజమాన్య హక్కును క్లెయిమ్ చేయుచున్నాడు.హక్కు విడుదల దస్తావేజు, రిజిష్ట్రేషన్ చట్టము, 1980లోని విభాగము 17 ప్రకారము తప్పని సరిగా రిజిష్టర్ కాబడి ఉండాలన్న విషయములో ఎలాంటి వివాదము లేదు.ఇంకా, సూట్ షెడ్యూల్ ఆస్తిలో తన యజమాన్యమును స్థిర పరచుకొనుటకు హక్కు విడుదల దస్తావేజుపై ఆధారపడాలని పిటిషనర్ కోరినప్పుడు, అట్టి దస్తావేజును అనుబంధముగా మాత్రమే దాఖలు చేసారని చెప్పలేము.అట్టి విషయము దృష్ట్యా, క్రింది కోర్టు వారు తీర్మానించిన కారణముల దృష్ట్యా, ప్రేరేపించబడిన ఉత్తర్వులో జోక్యము చేసికొనుటకు నా కెలాంటి కారణము కనిపించ లేదు.

తదనుగుణంగా, రివిజన్ కొట్టివేయబడినది.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు ఏదైనా ఉంటే అవి ముగించబడతాయి.

ఆర్. సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

23 జనవరి,2015